RNI TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను


తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లో నిలువక వెలువెడుతున్న తొలి ఆకాంక్ష దినపత్రిక లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్స్, మండల వారీగా రిపోర్టర్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.

కాంటాక్ట్: 83338 18121, 81065 72956

PUBLISHED FROM: TELANGANA & ANDHRA PRADESH | సంపుటి: 01 | సంచిక: 01 | శుక్రవారం, ఆగస్టు 08, 2025 | ఎడిటర్: పెనగొండ సతీష్ | పేజీలు: 08 | వెల: 05/-

# ఉపాధి హామీ అమల్లోకి
# కొత్త రూల్





- ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది
- ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు.
- నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ లో నకిలీ ఫోటోలు అప్‌లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో.. త్వరలో ఈకేవైసీ విధానాన్ని అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది.
- ఈ కొత్త విధానంలో కూలీలు పనికి వచ్చినప్పుడు, నాలుగు గంటల తర్వాత రెండుసార్లు క్షేత్ర సహాయకులు ఫోటోలు తీయాలి
- ఈ రెండు ఫోటోల్లోని వ్యక్తులు ఒకేలా ఉంటేనే వేతనాలు మంజూరు

హైదరాబాద్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. ఆగస్టు 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. ఈ కొత్త పద్ధతిలో కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్లు రెండు సార్లు ఫోటోలను తీసి వాటిని సరిపోల్చి మాత్రమే వేతనాలు మంజూరు చేస్తారు. నకిలీ హాజరు, తప్పుడు ఫోటోల అప్‌లోడ్ వంటి మోసాలను నివారించి వేతనాల చెల్లింపుల్లో పారదర్శకత తీసుకురావడమే - మిగతా3లో

## రైల్వే స్టేషన్‌లో అగ్నిప్రమాదం

బోగిలో చెలరేగిన మంటలు



మహబూబాబాద్ కేసముద్రం రైల్వే స్టేషన్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మొబైల్ రెస్ట్ బోగిలో మంటలు చెలరేగాయి. ఈ సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. డోర్నకల్-కాజీపేట మధ్య 3వ రైలు నిర్మాణ పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. నిర్మాణ పనుల్లో భాగమైన ఉద్యోగుల కోసం కేసముద్రం రైల్వే స్టేషన్‌లో మొబైల్ బోగిని ఏర్పాటు చేశారు. గురువారం మొబైల్ రెస్ట్ బోగి లూప్‌లైన్‌లో నిలిచి ఉంది. ఏమైందో ఏమో తెలీదు కానీ, ప్రమాదవశాత్తు బోగిలో మంటలు చెలరేగాయి. మంటలు అంటుకున్న సమయంలో బోగిలో ముగ్గురు ఉద్యోగులు ఉన్నారు. మంటల్ని గమనించిన వారు వెంటనే బయటకు వచ్చారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. ఒక వేళ ఈ సంఘటన అర్థరాత్రి వారు నిద్రమత్తులో ఉన్నపుడు జరిగి ఉన్నా.. డోరు సరైన సమయానికి ఓపెన్ కాకపోయి ఉన్నా పెను విషాదం చోటుచేసుకుని ఉండేది. సరైన సమయంలో అగ్ని ప్రమాదాన్ని గుర్తించి వారు బయటపడ్డారు. ఇక, మంటల్లో ఆ బోగి కాలిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటనపై విచారణ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో రైలులు తరచుగా అగ్ని ప్రమాదానికి గురవుతూ ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం తిరుపతి రైల్వే యార్డులో అగ్ని ప్రమాదం సంభవించింది. హిస్సార్-తిరుపతి మధ్య నడిచే వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును చింతలచేను సమీపంలో పార్కింగ్ చేస్తుండగా చివరి నుంచి రెండో బోగీలో మంటలు చెలరేగాయి. కొద్దిసేపటి తర్వాత పక్కనే నిలిచి ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ జనరేటర్ బోగికి కూడా మంటలు వ్యాపించాయి. దాని పెయింట్ కాలిపోయింది. హిస్సార్-తిరుపతి రైలు బోగి పూర్తిగా కాలిపోయింది.



ఎన్నికల సంఘంపై ఆరోపణలు..

## రాహుల్ గాంధీకి పరిపక్వత లేదు

- రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు
- రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం
- పొగాకు నుంచి ఆక్వా వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది"
- భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

## అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం

- "నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలు
- తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉంది
- చేనేత కార్మికుల భవితకు భరోసా..
- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా.. తనకు మొట్టమొదటగా గుర్తొచ్చేది చేనేత కార్మికులే
- ఈ నెల నుంచే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తామని భరోసా
- చేనేత కార్మికులు నేచే బట్టలపై జీఎస్టీ ఐదుశాతం ప్రభుత్వమే భరిస్తుంది





అమరావతి

భారతీయ శక్తికి, సంస్కృతికి, సాంప్రదాయాలకు దశాబ్దాల క్రితమే ఖ్యాతిని తీసుకువచ్చింది మన చేనేత పరిశ్రమ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అభివర్ణించారు. పొందూరు ఖద్దర్ వస్త్రాలను గాంధీజీ సైతం మెచ్చుకున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి, చేనేత వర్గానికి అవినాభావ సంబంధం ఉందని ఉద్ఘాటించారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవించే సంస్థ చేనేత అని వ్యాఖ్యానించారు. తాము అధికారంలో ఉన్నా, లేకపోయినా చేనేత కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేశామని నొక్కిచెప్పారు. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేశానని ప్రకటించారు సీఎం చంద్రబాబు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. "నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలు. తెలుగుదేశం పార్టీకి - మిగతా3లో

## నేతన్నలను చంద్రబాబు సర్కార్
# ఏ రకంగా ఆదుకున్నట్లు?

- "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం
- మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం.
- "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం
- చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు (పొందూరు)లకు ఆయన అభినందనలు తెలిపారు. "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులో నూ అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి - మిగతా3లో




## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ నోటిఫికేషన్ జారీ

- రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్
- నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 చివరి తేదీ
- జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక తప్పనిసరి
- ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు

# అమెరికా సామ్రాజ్యవాదానికి నిరసనగా సీఐటీయూ కార్యక్రమం



గోదావరిఖని(ఆకాంక్ష) : అమెరికా విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా క్యూబా ప్రజలకు మద్దతుగా సీఐటీయూ గోదావరిఖని పట్టణ కమిటీ పెద్ద ఎత్తున కార్యకలాపాలు చేపట్టిందనీ ఈ నేపథ్యంలో గోదావరిఖనిలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను కలిసి సంఘీభావ కరపత్రాలు విడుదల చేయడంతో పాటు వాటిని పంపిణీ చేశారు. కార్మికుల్లో చైతన్యం కలిగిస్తూ నిధుల వసూలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ, "అమెరికా పెత్తందారీ విధానానికి క్యూబా 65 సంవత్సరాలుగా ఎదిరిస్తోంది. చిన్న దేశమైనా, ఉచిత వైద్యం, విద్యను అందిస్తూ ప్రపంచానికి ఉదాహరణగా నిలుస్తోంది. మన దేశానికి కరోనా సమయంలో క్యూబా వైద్యులు సాయంగా వచ్చారు. అలాంటి దేశాన్ని అమెరికా దిగజార్చే ప్రయత్నాలు చేస్తోంది. విద్యుత్ ఆందరణలు, పరిశ్రమల మూతపాట్లు, ఉపాధి లోటుతో క్యూబా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ వారు తలవంచలేదని అన్నారు. అమెరికా దురాగతాలను ప్రపంచ కార్మికులు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్మికవర్గంగా క్యూబా ప్రజలకు మద్దతుగా నిలబడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య, నాయకులు సిహెచ్ ఉపేందర్, కిరణ్, స్వరూప, కృష్ణవేణి, రాజయ్య, స్వప్న వినోద్, వసంత, కాళీ, శాంత, రాజు, రమేష్, రాజేందర్, కోమలత, కుమార్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరం ముగిసిన లాభాల ప్రకటనకు ఆలస్యం ఎందుకు...?

**– సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి...**



గోదావరిఖని(ఆకాంక్ష) : గత నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం లాభాలను వెల్లడించకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని ఓసిపి-5 కార్మికులను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సంస్థకు వచ్చిన లాభాల లెక్కలు ఇప్పటికీ చెప్పకపోవడం యాజమాన్యం ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంగా భావించాలి. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తుండగా, రేపు సిఐటియు తరఫున అన్ని గనుల్లో వినతిపత్రాలు అందించేందుకు సిద్ధమవుతున్నాం," అని తెలిపారు. అన్ని కార్మిక సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం మౌనంగా వ్యవహరించడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక సంబంధాలకు ఇబ్బంది కలగకుండా, యాజమాన్యం తక్షణం లాభాలను ప్రకటించి, ప్రభుత్వం చేత కార్మికులకు 35% వాటా చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. రెండు నెలల క్రితం సంస్థ ఛైర్మన్ సుమారు ?5000 కోట్ల లాభాలు వచ్చాయని ప్రకటించారు. ఆడిట్ పూర్తయినా ఇప్పటికీ అధికారికంగా లాభాల ప్రకటన జరగకపోవడం అనుమానాలకు తావిస్తోంది. దీనివల్ల కార్మికులే కాకుండా ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తుమ్మల హెచ్చరించారు.

కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లి కార్మికుల వాటా చెల్లింపుకు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు తోట నరహరి రావు, ఆర్జీవన్ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, పిట్ సెక్రటరీ ఈద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి.

**– స్త్రీ నిధి ద్వారా మహిళకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ**
**– పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి(ఆకాంక్ష ప్రతినిధి) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య రహిత వాహనాల వినియోగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, స్త్రీ నిధి ద్వారా ఒక మహిళా సంఘ సభ్యురాలికి ఎలక్ట్రిక్ ఆటోను అందజేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద, సెర్ప్ ఆధ్వర్యంలో స్త్రీ నిధి ద్వారా పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలో ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏడెల్లి రజితకు రూ. 3 లక్షల రుణం మంజూరు చేశారు. ఆ రుణంతో ఆమె ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కాళిందిని, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్ మరియు స్త్రీ నిధి సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుతున్నారు" అని అన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకల నిర్వహణ

**– చేనేత కార్మికులకు ఘన సన్మానం, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**



ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెలలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం సందడి గా జరిగింది. దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంచారు. స్థానికంగా ఉన్న చేనేత కార్మికులను చేనేత టవల్స్‌తో సన్మానించి వారి సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రభుత్వాలు చేనేత కార్మికుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆధునిక యాంత్రీకరణకు భాదితమైన చేనేత రంగాన్ని ఆదుకునే విధంగా పథకాలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం రాజేందర్ ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, క్యాతం సదానందం, డాక్టర్ రాజు, ఆడెపు రవీందర్, వంగరి రమేష్, ఉరకొండ రామస్వామి, బూర కనకయ్య, బూర రవి, బూర రామచందర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక పద్మశాలి బంధువుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది. చేనేత కార్మికులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, వారి జీవనోపాధిని బలోపేతం చేయడమే సమాజ బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు

**– లోతట్టు ప్రాంతాలు జలమయం, రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద రాకపోకలకు ఆటంకం**



నిజామాబాద్(ఆకాంక్ష ప్రతినిధి) : నిజామాబాద్ నగరంలో గురువారం తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షం నగరంలోని లోతట్టు ప్రాంతాలను జలమయం చేసింది. దీంతో అనేక కాలనీలు, రహదారులు నీట మునిగిపోయాయి. ముఖ్యంగా జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద వరద నీరు భారీగా చేరడంతో మార్గం పూర్తిగా మూసుకుపోయింది. సుమారు 10 అడుగుల లోతులో నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు పూర్తిగా అడ్డంకి ఏర్పడింది. వర్షంతో ఏర్పడిన తీవ్ర పరిస్థితుల మధ్య అధికార యంత్రాంగం స్పందించక పోవడం గమనార్హం. పోలీసులు, నగరపాలక సంస్థ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోకపోవడంతో, పరిస్థితిని సమర్థంగా సమర్థించేందుకు స్థానికులే రంగంలోకి దిగారు. వారు పెద్ద పెద్ద కేడ్లను రోడ్డుపై అడ్డంగా ఉంచి, వాహనదారులను ప్రమాదం తలెత్తకముందే అప్రమత్తం చేశారు. వర్షపు నీరు ఇంకా తగ్గకపోవడంతో రోడ్డు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ప్రజలు వేరే మార్గాల ద్వారా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇక నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి జిల్లాలోనూ అదే తరహాలో వర్షం కురుస్తోంది. ఈ ప్రాంతాల్లో గత కొంతకాలంగా సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ భారీ వర్షాలు ఊరటను తీసుకొచ్చాయి. పొలాలకు తగినంత నీరు అందడంతో ఖరీఫ్ పంటల సాగు ఆశాజనకంగా మారింది. మొత్తంగా, భారీ వర్షం ప్రజలకు తాత్కాలికంగా అసౌకర్యాన్ని కలిగించినా, వ్యవసాయ రంగానికి మాత్రం ఇది వరం లాంటి అవకాశం అయింది. వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలకు సహాయం అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆదిలాబాద్ జిల్లా బారికరావు గూడ గ్రామంలో వర్షాల బీభత్సం

**– వాగులు ముంచెత్తడంతో వైద్య సేవల కోసం కాలినడకన సిబ్బంది..**



ఆదిలాబాద్(ఆకాంక్ష ప్రతినిధి): వర్షాకాలం వచ్చిందంటే వాగులు ముంచెత్తి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే దుస్థితి కొనసాగుతోంది. నార్నూర్ మండలంలోని మలంగి పంచాయతీ పరిధిలోని బారికరావు గూడ గ్రామంలో వర్షాల కారణంగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వ సిబ్బందితో పాటు గ్రామస్తులు కూడా జీవనాధారాల కోసం సాహసమే చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ గ్రామం పరిసర ప్రాంతాల్లో ఉన్న వాగులు వర్షాకాలంలో నిత్యం నీటితో నిండిపోతూ ఉండటంతో, వాహనాలు దాటి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఎవరైనా గ్రామానికి రావాలంటే లేదా వెళ్లాలంటే వాగు తగ్గేవరకు గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. మరీ అత్యవసర పరిస్థితుల్లో కాలినడకన వాగులు దాటాల్సి వస్తోంది. గురువారం గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్య సిబ్బంది ఈ గ్రామానికి చేరుకుని వైద్య సేవలు అందించడం కోసం వాగు దాటి కాలినడకన ప్రయాణించారు. వర్షాల తీవ్రతతో రోడ్లు ముద్దగా మారడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితిలో సిబ్బంది ఎన్నో కష్టాలు పడి గ్రామానికి చేరుకున్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులకు ప్రాథమిక వైద్య సేవలు అందించారు. హెచ్ఎస్ ఆడే సంజయ్, వైద్య సిబ్బంది చంద్రకళ, వినోద్, ఆశా కార్యకర్తలు మొత్తుబాయి, మొతుబాయి, లక్ష్మీబాయి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ, "వర్షాలు కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి. చిన్నపాటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ఆసుపత్రికి వెళ్లే మార్గం ఉండదు. వాగులు ఎగసిపడితే మాకు ప్రపంచంతో సంబంధం మంటావుతుంది" అని వాపోయారు. ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి – వాగులపై పక్కా వంతెనల నిర్మాణం చేయాలని, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి, శాశ్వత సదుపాయాలు కల్పిస్తే స్థానికులకు బతుకుబండిపై నమ్మకం పెరుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు

**– ఎమ్మెల్యే కోవలక్ష్మి – కాంగ్రెస్ నేత శ్యాం నాయక్ మధ్య ఉద్రిక్తత...**



ఆసిఫాబాద్(ఆకాంక్ష ప్రతినిధి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదిక గురువారం ఉదయం హంగామాకు వేదికైంది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్ స్పదనాత్మక వ్యాఖ్యలు చేయడంతో కార్యక్రమంలో అనూహ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత శ్యాం నాయక్ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలు గుప్పించడంతో ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆగ్రహానికి లోనయ్యారు. తీవ్రమైన ఆవేశంతో టేబుల్ పైనున్న వాటర్ బాటిల్, ఇతర వస్తువులను శ్యాం నాయక్‌పై విసిరి కొట్టినట్టు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. కేసీఆర్ దయ వల్లే నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం అనాగరికతం," అంటూ కోవలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమ వేదికలో కొద్ది సేపు గందరగోళ పరిస్థితి నెలకొనగా, అధికారులు, కార్యకర్తలు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటన తర్వాత కోపంతో ఎమ్మెల్యే కోవలక్ష్మి కార్యక్రమం నుంచి నిష్క్రమించారు. కార్యక్రమంలో వచ్చిన ఈ మలినం రాజకీయ తగాదా నిందితుల మధ్య ఎలాంటి వారుళ్లకు దారి తీసిందో స్పష్టత రాలేదు. మరోవైపు శ్యాం నాయక్ తాలూకు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజా సంక్షేమ కార్యక్రమాల వేదికగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ ఒక రాజకీయ వేదికలా మారడంపై జిల్లా ప్రజల మధ్య అసహనం వ్యక్తమవుతోంది. అధికార, ప్రతిపక్ష నేతలు తమ రాజకీయ వ్యత్యాసాలను పక్కనపెట్టి ప్రజాసేవకు మొగ్గు చూపాలని పలువురు పేర్కొన్నారు.

## మూఢనమ్మకాలు -సమాజానికి చీకటి మచ్చ...

**– మంత్రాల నెపంతో యువకుడి దారుణ హత్య....**

భద్రాద్రి కొత్తగూడెం(ఆకాంక్ష ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం, భూసరాయి గ్రామంలో మంగళవారం ఉదయం దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తుల మూఢనమ్మకాలతో ఓ అమాయకుడు ప్రాణాలు కోల్పోయాడు. మడకం బీడ అలియాస్ రాజు అనే వ్యక్తిపై మంత్రాలు చేశాడన్న అనుమానంతో గ్రామస్థులు దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. వివరాల్లోకి వెళితే గుత్తికోయల ఆధిక్యమున్న ఈ గ్రామంలో ఉదయం ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మరణించింది. ఆమె మృతికి మంత్రాలే కారణమంటూ, అదే గ్రామానికి చెందిన రాజుపై కొందరు గ్రామస్థులు ఆరోపణలు గుప్పించారు. మంత్రాల ప్రభావంతోనే మహిళ మరణించిందన్న మూఢనమ్మకంతో, గ్రామస్థులు రాజును చుట్టుముట్టి దాడిచేశారు. ఈ దాడిలో అతను తీవ్రంగా గాయపడగా, కొద్దిసేపటికే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి, విచారణ ప్రారంభించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి వీడియోలు, ప్రత్యక్ష సాక్ష్యాలు సేకరించే పనిలో ఉన్నట్టు తెలుస్తోంది.

**మూఢనమ్మకాలు – సమాజానికి చీకటి మచ్చ...**

ఈ దుర్ఘటన మరోసారి మన సమాజంలో ఉన్న మూఢనమ్మకాల ప్రభావాన్ని బట్టబయలు చేస్తోంది. ఆధునిక యుగంలోనూ ఇంకా మంత్రాలు, జాదూకట్టు వంటి మూఢనమ్మకాలతో ప్రాణాలు పోగొట్టడం కలచివేసే విషయం. మహిళ మరణానికి వాస్తవ కారణం ఏమిటన్న దానిపై ఎటువంటి శాస్త్రీయ పరిశీలన లేకుండా, నమ్మకాలు ఆధారంగా అనుమానితుడిని హింసించడం, చంపడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తోంది.

**ప్రజలలో అవగాహన అవసరం....**

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, గ్రామీణ ప్రాంతాలలో విద్య, ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం తీవ్రంగా ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సమిష్టిగా పని చేసి మూఢనమ్మకాలను జయించేందుకు ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ఒకరి ప్రాణం తీసేంత దారుణమైన అనాగరికత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఇది హాలో మేధావులు భావిస్తున్నారు.

## పన్నూర్ బస్టాండ్ సమస్యపై జీఎం నరేంద్ర సుధాకార్ రావును కలిసిన మాజీ ఎంపీటీసీ చిందం మహేష్



రామగిరి. పెద్దపల్లి (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన %=+%-3 జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకార్ రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో పన్నూర్ సెంటర్ వద్ద ఉన్న సింగరేణి సంస్థ నిర్మించిన బస్టాండ్ రోడ్డుని వెడల్పు చేయడం వల్ల బస్టాండ్ స్థాయి కిందికి దిగిపోయిందని, దీంతో వర్షాకాలంలో మొత్తం బస్టాండ్ నీటితో నిండిపోతుందని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం బస్టాండ్ మరమ్మత్తుల పనులు తక్షణమే ప్రారంభించాలని జీఎంను కోరారు. వినతిని పరిశీలించిన జీఎం నరేంద్ర సుధాకార్ రావు బస్టాండ్ ముంపు సమస్యను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మరమ్మత్తుల పనులను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.

## ఇరిగేషన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డిప్యూటీ ఇంజినీర్



గద్వాల జిల్లా(ఆకాంక్ష ప్రతినిధి) : అలంపూర్ మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో డిప్యూటీ ఇంజినీర్ శ్రీకాంత్ నాయుడు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికారు. ఎంబీ మెజర్మెంట్ రికార్డుల సంబంధించి ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు సంబంధించిన పనిలో ఆయన లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే, అలంపూర్ మున్సిపాలిటీలో జరిగిన సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన పనికి సంబంధించి మెజర్మెంట్ రికార్డు నమోదు చేసేందుకు డీఈ శ్రీకాంత్ నాయుడు త్రీ పర్సెంట్ లంచం కోరారు. దాంతోపాటు ప్రారంభంగా రూ. 11,000 ఇవ్వాలని సూచించారు. అయితే లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాంట్రాక్టర్ వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఏసీబీ అధికారుల ప్రణాళిక మేరకు గురువారం డీఎస్పీ నేతృత్వంలో సిబ్బంది కలిసి ఇరిగేషన్ కార్యాలయంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో డీఈ శ్రీకాంత్ నాయుడు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఆపరేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎండీ ఖాదర్ జిలానీతో పాటు ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఘటనపై మరింత విచారణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

## చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ పథకాల వినియోగం అవసరం: అదనపు కలెక్టర్ వేణు



పెద్దపల్లి(ఆకాంక్ష ప్రతినిధి) : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలో గురువారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కాంప్లెక్స్? మెయిన్ గేట్ నుంచి సమావేశ మందిరం వరకు చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. చేనేత రంగానికి విశిష్ట సేవలందించిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ దాసరి వేణు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ వేణు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సదుపాయాలను చేనేత కార్మికులు సమర్థవంతంగా వినియోగించుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులను, సీనియర్ నేత కార్మికులను శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. అలాగే చేనేత రంగంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, డీఎంవో ప్రవీణ్ కుమార్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఇతర అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తలు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

– పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



జగిత్యాల(ఆకాంక్ష ప్రతినిధి) : మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పై సోషల్ మీడియా వేదికగా అనుచితంగా ఫేక్ వార్తలు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, జగిత్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ప్రెస్ నోట్‌ను దురుద్దేశపూరితంగా మార్చి, జగిత్యాల మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పేరుతో ప్రచారం చేస్తూ, ఆయన ఫోటోను జతచేసి సోషల్ మీడియాలో వైరల్ చేసినట్టు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన వారు, తాతిపర్తి జీవన్ రెడ్డికి భంగపరిచేలా ఆ వార్తను ఉద్దేశపూర్వకంగా రూపొందించారని పేర్కొన్నారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం 'ఇందిరా భవన్' నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు.

## హైదరాబాద్ హైకోర్టు ఆవరణలో గుండెపోటుతో న్యాయవాది మృతి



ఖమ్మం(ఆకాంక్ష ప్రతినిధి) : సింగరేణి మండలంలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది పరస అనంత నాగేశ్వరరావు (45) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం, విధి నిర్వహణలో భాగంగా ఆయన నేడు హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లారు. కోర్టు ఆవరణంలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తూ ఉండగా, ఒక్కసారిగా ఆయనకు ఛాతిలో తీవ్ర నొప్పి వచ్చింది. గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. సమీపంలో ఉన్న తోటి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వెంటనే స్పందించి ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందారు. ఈ ఘటనతో గేట్ కారేపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు, స్నేహితులు ఆయన మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నాగేశ్వరరావుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి న్యాయవాదుల వర్గంలో తీవ్ర దిగులును కలిగించింది.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ వేధింపులు

**– కాకతీయ మెడికల్ కళాశాలలో మరో వివాదం...**




వరంగల్(ఆకాంక్ష ప్రతినిధి) : విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనుచిత ప్రవర్తనతో కళాశాలలో కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాకతీయ మెడికల్ కళాశాలలోని సైకియాట్రి విభాగంలో పీజీ చదువుతోన్న ఓ విద్యార్థిని పై అసిస్టెంట్ ప్రొఫెసర్ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. బాధితురాలు కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యకు ఫిర్యాదు చేయగా, వెంటనే ఐదుగురు సభ్యులతో కూడిన అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ముగ్గురు మహిళా ప్రొఫెసర్లు, ఇద్దరు పురుష ప్రొఫెసర్లు ఉన్నారు. వారు మూడు రోజుల క్రితమే బాధిత విద్యార్థినితో పాటు సైకియాట్రి విభాగానికి చెందిన పీజీ విద్యార్థులను ప్రాథమికంగా విచారించారు. గురువారం ఉదయం, పూర్తిస్థాయిలో పీజీ విద్యార్థులను విచారించిన అనంతరం కమిటీ, సాయంత్రానికి ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను కూడా విచారించింది. విచారణ అనంతరం నివేదికను తయారు చేసి, ప్రిన్సిపాల్‌కు అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా శాఖాపరంగా తగిన చర్యలు తీసుకుంటామని కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య స్పష్టం చేశారు. ఇటీవలే ర్యాగింగ్ కేసులో డాక్టర్ ప్రీతి ఆత్మహత్య ఘటన మరువకముందే మళ్లీ కాకతీయ మెడికల్ కళాశాల ఆరోపణలతో వార్తల్లో నిలవడం గమనార్హం.

# ఉపయోగం లేని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ను తొలగించాలి

- **ఆస్పత్రి సూపర్వైజర్ ఆగడాలు మితిమీరుతున్నాయి...**
- **మహిళలపై వేధింపులు ఆత్మహత్యయత్నం వరకూ..!**

గోదావరిఖని(ఆకాంక్ష) : గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓ కాంట్రాక్ట్ సూపర్వైజర్ వేధింపులతో మహిళా ఉద్యోగుల గతి గండంగా మారింది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరుల ప్రోత్సాహంతో అతని ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలపై సూపర్వైజర్ వేధింపులు తీవ్రమవుతున్నాయని, ఇటీవలి ఘటనలో ఓ మహిళను అవమానకరంగా వేధించడంతో ఆమె ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. భవనంపైకి ఎక్కి ప్రాణాలు తీసుకోవాలనుకున్న ఆ మహిళను తోటి కార్మికులు అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని వివరించారు. ఈ నేపథ్యంలో సదరు సూపర్వైజర్ పై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని, ఆసుపత్రి సూపరిండెంట్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉన్నా ఆయనను ప్రోత్సహించడం సిగ్గు చేటుగా ఉందన్నారు. సూపర్వైజర్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మహిళల ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడం, నచ్చనివారిని తొలగించి తానిష్టమైనవారిని నియమించడం కొనసాగుతున్నదని ఆరోపించారు. పొట్టకూటి కోసం పనిచేస్తున్న సిబ్బందిని వేధించడం, తప్పుడు ఆరోపణలతో తొలగించడంతో పాటు, ఇటీవల విధుల నుంచి తొలగించబడి మళ్లీ తీసుకోవాలని వచ్చిన నాలుగు మంది మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు.

**పార్టీ కార్యాలయంమా.. ఆసుపత్రి పాలన..!**

స్థానిక రామగుండం ఎమ్మెల్యే అనుచరుల అండతో ఆసుపత్రిని అధికార పార్టీ కార్యాలయంలా మార్చారని, మహిళలపై అసభ్య ప్రవర్తనను ప్రోత్సహిస్తున్నారని దినేష్ ఆరోపించారు. బాధ్యత లేని సూపరిండెంట్‌ను వెంటనే తొలగించి నూతన వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు.




**తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవు**

సూపర్వైజర్‌ను తక్షణమే సస్పెండ్ చేయకపోతే తీవ్ర ఆందోళనలు చేయాల్సి వస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో రాజకీయ జోక్యం లేకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్, వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. మహిళా ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలకు వెనుకాడమని హెచ్చరించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై రామగుండం- 3 జీఎం సమీక్ష




రామగిరి,పెద్దపల్లి (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-3 ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 15న జీఎం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణతో ప్రారంభమవుతుందని, అనంతరం సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం జరగనుందని వెల్లడించారు. ఇకపై ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. వేడుకలకు వచ్చే వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జీఎం ఆదేశించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఏరియా ఇంజనీర్ వై.వి. శేఖరబాబు, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, ఎం. రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్. వెంకటరమణ, జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు బానుప్రసాద్ రావు, డి. జనార్ధన రెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి. సత్యనారాయణ, కాశీ విశ్వేశ్వర రావు, బి. సుదర్శనం, కళ్యాణ్ చక్రవర్తి, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కవిత..?

**– సింగరేణిపై పట్టు సాధించేందుకు వ్యూహాత్మక దూకుడు...!**




తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష ప్రతినిధి) : తెలంగాణలో కార్మిక హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి కొత్త మలుపు త్రిప్పేలా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయంగా కీలకంగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ బొగ్గు గని రంగంపై తన ప్రభావాన్ని పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. తాజాగా హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా కవితను నియమించేందుకు సిద్ధతలు జరుగుతున్నట్టు సమాచారం. ఈ పరిణామం కార్మిక సంఘాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 'సింగరేణి జాగృతి' పేరుతో కొత్త కార్మిక వేదికను బలోపేతం చేయాలని కవిత భావిస్తున్నారు. ఇప్పటికే సింగరేణి కార్మిక సంఘాల నాయకులతో వరుస సమావేశాలు జరుపుతూ, వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ వేదిక ద్వారా ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు, కార్మిక హక్కుల కోసం పోరాడేందుకు కవిత సిద్ధమవుతున్నారు. ఈ నెల 10న కవిత నివాసంలో భారీ స్థాయిలో కార్మిక నేతల సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో ఎస్ఎంఎస్ జాగృతి కార్మిక నేతలతో ప్రత్యేకంగా భేటీ నిర్వహించనున్నారు. సింగరేణిలో భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు రూపురేఖలు రూపొందించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో కవితకు జరుగుతున్న అవమానాలు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం నుంచి గౌరవ అధ్యక్షురాలిగా తొలగింపు వంటి పరిణామాల నేపథ్యంలో ఆమె రాజకీయ వ్యూహం మారినట్లు తెలుస్తోంది. అదే సమయంలో కార్మిక రంగంలో తన మద్దతుదారులను పెంచుకునే యత్నంగా ఈ చర్యలు జరుగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఆరోగ్యం, జీతాలు, భద్రత అంశాల్లో అనేక వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త వేదికలపై కార్మికుల ఆశలు నెలకొంటుండగా, కవిత దూకుడు కీలకంగా మారుతోంది. తనకు అనుకూలంగా ఉన్న కార్మిక సంఘాలతో కలిసి హెచ్ఎంఎస్, జాగృతి వేదికల సమన్వయంతో ఒక శక్తివంతమైన కార్మిక ఉద్యమానికి నాంది పలికేందుకు కవిత సిద్ధమవుతున్నారని, ఇది కేవలం కార్మిక ఉద్యమంగా కాకుండా భవిష్యత్ రాజకీయ పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతానికైతే సింగరేణి కార్మిక వర్గంలో కవిత చర్చనీయాంశంగా మారారు. 'సింగరేణి జాగృతి'కు బలం చేకూరేలా, హెచ్ఎంఎస్‌తో చేతులు కలిపే వ్యూహం ఫలిస్తే... బొగ్గు గనుల రాజకీయాల్లో ఓ కొత్త శకం ప్రారంభమయ్యే అవకాశముంది.

# పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

తిరుమల, ఆగస్టు7: తిరుమలలో గురువారం పవిత్ర పూర్ణాహుతితో మూడురోజుల పవిత్రోత్సవాలు ముగిశాయి. గురువారం ఉదయం యాగశాలలో ఋత్వికులు హోమాలను నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విశేష సమర్పణ, 4 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు జరిగాయి. రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీమలయప్పస్వామి శ్రీదేవి, భూదేవిలతో కూడి విమాన ప్రదక్షిణంగా వెళ్లి ఆలయ ప్రవేశం చేయడంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, డిప్యూటీఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆ బంధం ఒక పవిత్ర శక్తి




రాఖీ... చూడడానికి కేవలం ఒక దారప్పోగే కానీ... దాని విలువ వెలకట్టలేని మమతల పెన్నిధి. పవిత్రమైన సోదరీ సోదర బంధానికి అది ప్రతీక. మహాభారతంలో ద్రౌపది, శ్రీకృష్ణుల అనుబంధం ఈ బంధం గొప్పతనాన్ని చాటిచెబుతుంది. నిండు సభలో... దుర్యోధనుడి ప్రోద్బలంతో ద్రౌపదీ వస్త్రాపహరణానికి దుశ్శాసనుడు ప్రయత్నించినప్పుడు... ద్రౌపది చేసిన ఆర్తనాదానికి... ఎక్కడో ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుడు వచ్చి, ఆమె మర్యాదను కాపాడిన కథ ప్రసిద్ధమైనది. ద్రౌపదిపై శ్రీకృష్ణుడికి ఉన్న సోదరీ ప్రేమకు ఇది నిదర్శనం. అలాగే... చరిత్రలో మరో ఉదంతం ఉంది. భారతదేశంపై దండెత్తి వచ్చిన అలెగ్జాండర్‌ను పురుషోత్తముడనే రాజు బంధిస్తాడు. భారతీయ సంప్రదాయాల గురించి తెలిసిన అలెగ్జాండర్ భార్య ఒక రాఖీని పురుషోత్తముడికి బహుమతిగా పంపిస్తుంది. వెంటనే అలెగ్జాండర్‌ను పురుషోత్తముడు చెర నుంచి విడుదల చేస్తాడు. పురుషోత్తమునిలో అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పునకు కారణం... తన భార్య పంపిన రాఖీ అని తెలుసుకున్న అలెగ్జాండర్ ఆశ్చర్యపోతాడు. సంస్కృతి సంప్రదాయాలకు, సోదర సోదరీ బంధానికి భారతీయులు ఇచ్చే విలువను గ్రహిస్తాడు. రక్షాబంధన్ ప్రాశస్త్యం గురించి శ్రీ మాతాజీ నిర్మలాదేవి వివరించిన మరో సంఘటన ఛత్రపతి శివాజీ జీవితానికి సంబంధించినది. సింహగఢ్ రాజకుమారి కమలకుమారి నుంచి శివాజీ తల్లి జిజియాబాయికి ఒక లేఖ అందుతుంది. శివాజీని తన సోదరుడిగా కమలకుమారి సంబోధిస్తూ... తను ఆపదలో ఉన్నానని, తనను రక్షించాలని కోరుతుంది. మరునాటి సూర్యోదయం లోపున తనను కాపాడకపోతే... శత్రువుల వల్ల తన మానప్రాణాలకు ప్రమాదం అని తెలుపుతూ... ఒక రాఖీని కూడా పంపుతుంది. వెంటనే శివాజీని తన వద్దకు పిలిపించుకున్న జిజియాబాయి... మరునాడు ఉదయం లోపల సింహగఢ్ కోటను జయించాలని ఆదేశిస్తుంది. ఆ బాధ్యతను తన సైన్యంలో ప్రముఖుడైన తానాజీకి శివాజీ అప్పగిస్తాడు. కమలకుమారి పంపిన రాఖీ గురించి విన్న తానాజీ ఒక్క రాత్రిలో ఆ కోటను జయిస్తాడు. అయితే యుద్ధం ముగిసేసరికి వీరమరణం పొందుతాడు. రాఖీకి విలువను ఇచ్చి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన తానాజీ వీరత్వం భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమయింది. మానవుల సంఘ జీవితాన్ని వారి సూక్ష్మ శరీరంలోని విశుద్ధ చక్రం నిర్దేశిస్తుంది. అందరితో పవిత్రమైన సంబంధ బాంధవ్యాలను కలిగి ఉండి, వాటిని ఆనందించేవారిలో ఈ చక్రం ఆరోగ్యంగా ఉంటుంది. దీనివల్ల మనిషి తన జీవితంలో ఎదురయ్యే రకరకాల ఒడుదొడుకులను తట్టుకొని నిలిచే స్థితప్రజ్ఞత పొందుతాడు. "ఈ స్థితికి చేరాలంటే... స్త్రీ పురుషులు తమ జీవిత భాగస్వాములను తప్ప మిగిలినవారి పట్ల సోదర-సోదరీభావం కలిగి ఉండాలి. అటువంటి పవిత్రమైన మానవ సంబంధాలు స్థిరపడినప్పుడే నేటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది" అని వెల్లడించారు శ్రీ మాతాజీ. మన అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థలోని విశుద్ధ చక్రంలో ఎడమవైపున.. సోదరి తత్త్వానికి ప్రతీకగా శ్రీవిష్ణుమాయ నెలకొని ఉంటుంది. అందుకే సహజయోగ ధ్యాన సాధన చేస్తున్న ప్రతిఒక్కరూ ఈ సోదర, సోదరీ బంధాన్ని పవిత్ర శక్తిగా భావిస్తారు. తమ దైనందిన జీవితంలో దానికి అనుగుణంగా నడుచుకుంటారు. రాఖీ పండుగను ప్రపంచవ్యాప్తంగా... సామూహికంగా జరుపుకొంటారు.

*మానవుల సంఘ జీవితాన్ని వారి సూక్ష్మ శరీరంలోని విశుద్ధ చక్రం నిర్దేశిస్తుంది. అందరితో పవిత్రమైన సంబంధ బాంధవ్యాలను కలిగి ఉండి, వాటిని ఆనందించేవారిలో ఈ చక్రం ఆరోగ్యంగా ఉంటుంది. దీనివల్ల మనిషి తన జీవితంలో ఎదురయ్యే రకరకాల ఒడుదొడుకులను తట్టుకొని నిలిచే స్థితప్రజ్ఞత పొందుతాడు.*

# ప్రభుత్వాసుపత్రి సూపర్‌వైజర్ మహమ్మద్ తాజుద్దీన్‌పై కేసు నమోదు

- **మహిళా శానిటేషన్ కార్మికురాలి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదు..**
- **గతంలోనూ లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోని సూపరింటెండెంట్**
- **అధికార పార్టీ మద్దతుతో ఇష్టానికి వ్యవహరిస్తున్న ఆరోపణలు**
- **సిబ్బందిపై ఫోటోలు తీసి బెదిరింపు, అసభ్య ప్రవర్తన**
- **జిల్లా అధికారులు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఇప్పటి వరకు స్పందించని పరిస్థితి**

గోదావరిఖని (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్‌వైజర్ మహమ్మద్ తాజుద్దీన్ వ్యవహారం తీవ్ర విమర్శలకు గురవుతోంది. అధికారిక హోదాలో ఉన్నా అతని పని తీరుపై సిబ్బంది వాపోతుండటం, గతంలో ఎన్నో ఫిర్యాదులు వచ్చినా ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**సూపర్‌వైజర్ పేరు చెప్పగానే భయపడే సిబ్బంది...!**

ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బంది అతని ప్రవర్తన వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పలువురు వాపోతున్నారు.. సిబ్బంది పని చేస్తుండగా ఫోటోలు తీసి బెదిరించడం, వ్యక్తిగతంగా వేధించడంతో పాటు పనిలో పదే పదే మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్టు ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి.

మహిళా కార్మికురాలు ఒకరు శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సందర్భంలో అతను మాటలతో వేధించాడని పేర్కొంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

**పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు...!**

తాజాగా బాధిత మహిళా కార్మికురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహమ్మద్ తాజుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అయినప్పటికీ ఆసుపత్రి యాజమాన్యం నుంచి ఇప్పటి వరకు స్పందన లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. "ఇలాంటి వ్యక్తులు అధికార హోదాలో ఉండటం సిగ్గుచేటు" అంటూ పలువురు వాపోతున్నారు.

**ఆసుపత్రి సూపరింటెండెంట్ పాత్రపై ప్రశ్నలు**

ఆసుపత్రిలో అత్యంత బాధ్యతాయుతమైన పదవి అయిన సూపరింటెండెంట్ హోదాలో ఉన్న అధికారి ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం తీవ్రంగా ఆవేదన కలిగిస్తోంది. బాధితుల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న. గతంలో కూడా ఆసుపత్రి సిబ్బంది, ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది ఈ సూపర్వైజర్ తీరుపై తిరుగుబాటు చేసిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లో సూపరింటెండెంట్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు కూడా అందాయి. అయినా కూడా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ పలుకుబడి ఉందని ప్రచారం జరుగుతుంది.

**అధికార పార్టీ అండదండలతో ఇష్టానికి రాజ్యం**

తాజుద్దీన్‌కు అధికార పార్టీకి చెందిన ఓ నేత మద్దతుగా ఉన్నట్టు ఆసుపత్రి వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఆయన ఆశ్రయంతోనే అతను అన్ని నియమాలు, నిబంధనలను దాటి ప్రవర్తిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్య సిబ్బంది తుపాకీ మీద గురివిందలా చర్యలు ఎదుర్కొంటున్నా, ఈ సూపర్వైజర్ మాత్రం ఎలాంటి నసేమిరా లేకుండా అధికార పదవిలో కొనసాగుతుండటం స్పష్టంగా ఇద్దరికి ఒకే చట్టం పాటించట్లేదన్న సందేహాలను బలపరుస్తోంది.

**సిబ్బంది అభిప్రాయాలు**

"నిన్న మొన్నటి క్రమశిక్షణా చర్యలు చూసినప్పుడు మేము ఆశించాం- ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరుగుతుందని. కానీ తాజుద్దీన్ విషయానికి వస్తే ఆ నియమాలు పనిచేయడం లేదు. ఇదేంటి న్యాయం?" అని ఒక శానిటేషన్ కార్మికుడు ప్రశ్నించాడు. మరొకరు మాట్లాడుతూ, "మేము పని చేసేటప్పుడు అతను ఫోటోలు తీస్తాడు. చిల్లర కారణాల కోసం మాకు షోకాజ్ నోటీసులు ఇప్పిస్తాడు. కానీ అతను చేసే పనులకు ఎవరూ మాట్లాడటం లేదు." అని వాపోయారు.

**గతంలో ఆరోపణలు... ఈసారి కేసు నమోదు**

ఇంతకుముందు కూడా ఈ సూపర్‌వైజర్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. ప్రత్యేకించి మహిళా సిబ్బందిని మానసికంగా వేధించడం, అసభ్య వ్యాఖ్యలు చేయడం వంటి అనేక ఉదంతాలు ఉన్నాయని సమాచారం. అయినా ఆసుపత్రి యాజమాన్యం స్పందించకపోవడం వల్ల అతని ధైర్యం రెట్టింపయిందని పలువురు సిబ్బంది వాపోతున్నారు. ఈసారి బాధితురాలు నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

**మౌనంగా ఉన్న అధికారులు**

ఈ విషయంపై జిల్లా ఆరోగ్య శాఖ అధికారులూ మౌనమే వహిస్తున్నారు. పత్రికలు, టీవీ ఛానెళ్లలో వార్తలు వచ్చినా ఇప్పటి వరకు ఎటువంటి విచారణ కానీ, నివేదిక కానీ లేదు. బాధితులకు న్యాయం జరగాలంటే పై స్థాయి చర్యలే మార్గమని కొందరు ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. సూపర్‌వైజర్ వ్యవహారం ఆసుపత్రి వాతావరణాన్ని పూర్తిగా కలుషితంగా మార్చిందని పలువురు పేర్కొంటున్నారు. వైద్య సేవలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఇలాంటి వ్యవహారాలు దెబ్బతీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? బాధిత మహిళా కార్మికురాలికి న్యాయం జరుగుతుందా? ఆసుపత్రిలో సిబ్బందిపై భయపెడుతూ పెత్తనం చేసే ఈ సూపర్వైజర్‌కు ఆగమనమొస్తుందా? %-% అన్నది ప్రస్తుతం ఆసుపత్రి వర్గాల్లో కీలక చర్చగా మారింది.

# సకల సంపత్కర వ్రతం



శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని 'వరలక్ష్మీ శుక్రవారం' అంటారు. ఈ రోజున వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఆచరిస్తారు. జగత్తులోని సకల ప్రాణులకు బతుకుతెరువు కల్పించేది శ్రీమహాలక్ష్మి. సకల సంపదలకు ఆమె అధిష్టాన దేవత. శ్రీహరికి ఆమె ప్రాణసమానురాలు. ఆమెను హృదయంలో ప్రతిష్ఠించుకున్నాడు. సస్య స్వరూపిణి అయిన ధాన్యలక్ష్మిగా, వైకుంఠంలో స్వర్గలక్ష్మిగా, గృహాలలో గృహలక్ష్మిగా, అలాగే జితేంద్రియగా, శాంతస్వరూపిణిగా, అరిషడ్వర్గాలనుంచి విముక్తి కలిగించే జ్ఞానప్రదాయినిగా ఆమెను పురాణాలు కీర్తించాయి. అయితే... అష్టైశ్వర్యాల కోసం అష్ట లక్ష్మీ రూపాలలోనే ఆమెను ఎక్కువగా భావన చేయడం, పూజించడం పరిపాటి. కాగా... 'సిద్ధలక్ష్మి, మోక్షలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి' అంటూ ఆరు రూపాలలో ఆమెను 'శ్రీసూక్తం' వర్ణించింది. సమస్త ఐశ్వర్యాలను, జయాన్ని, జ్ఞానాన్ని, ఐహిక-ఆముష్మిక సంపదలను వర్షించేది కాబట్టే ఆమెను వరలక్ష్మిగా ఆరాధిస్తున్నాం. వరలక్ష్మీ వ్రతం గురించి పార్వతికి స్కందుని సమక్షంలో చెప్పినట్టు 'స్కాంద పురాణం'లో కథ ఉంది. స్కందుని ద్వారా సూతుడికి తెలిసిన ఈ కథ... ఆయన ద్వారా భూలోకంలో ప్రాచుర్యం పొందింది. 'వర' అంటే శ్రేష్టమైనది. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనుకూలమైన భర్త లభిస్తాడని, గృహిణులు సకల సౌభాగ్యాలతో తులతూగుతారని నమ్మకం ఉంది. వరలక్ష్మీ వ్రత కథలో ప్రధాన పాత్ర చారుమతి అనే గృహిణి. ఆ వ్రతాన్ని ఆచరించిన ఆమె లక్ష్మీ అనుగ్రహాన్ని పొందింది. 'చారుమతి' అంటే 'చక్కని బుద్ధి' అని అర్థం. 'ఈ వ్రత విధానాన్ని అనుసరించి పూజలు చేసి, వ్రతకథను చెప్పుకొని లేదా విని... చారుమతి మాదిరిగా జీవితాలను తీర్చిదిద్దుకున్నవారు సర్వ సంపదలు, పొందుతారు, సమాజంలో గౌరవప్రదమైన స్థానం లభిస్తుంది, కుటుంబ శ్రేయస్సు, సౌభాగ్యం కలుగుతాయి, జీవితాంతం ఆ వరలక్ష్మీదేవి ఆలంబన లభిస్తుంది' అనేది పెద్దల మాట.

# సత్య ధర్మ స్వరూపుడు శ్రీరాఘవేంద్రుడు

శ్రీరాఘవేంద్రస్వామివారి ఇంటి దైవం లక్ష్మీ వేంకటేశ్వరుడు. సంస్థాన పూజ చేసేది శ్రీరాముడికి. అయినప్పటికీ ఆయనకు శ్రీకృష్ణుడు అంటే అమితమైన ప్రీతి, భక్తి. ఒకసారి సంచారంలో భాగంగా ఆయన ఉడుపికి వెళ్ళారు. అక్కడ శ్రీమధ్వాచార్యులు స్థాపించిన శ్రీకృష్ణ విగ్రహం ముగ్ధ మోహన రూపాన్ని చూసి సంతోష పరవశులయ్యారు. ఉడుపిలోనే కొన్ని రోజులు ఉన్నారు. శ్రీకృష్ణుడి సన్నిధిలో (బ్రహ్మ సూత్రాలకు వ్యాఖ్యానంగా) 'తంత్రదీపిక', 'న్యాయముక్తావళి' అనే గ్రంథాలను రాశారు. 'చంద్రికా ప్రకాశ' అనే అద్భుతమైన టిప్పణి వ్రాశారు. అంతేకాదు.. ద్వైత సిద్ధాంత వాఙ్మయంలో మేరు కృతి అనిపించుకున్న, శ్రీ మధ్వాచార్యుల వ్యాఖ్యానానికి టీకగా శ్రీజయతీర్థులు రచించిన 'శ్రీమన్న్యాయసుధ'కు 'పరిమళ' అనే టిప్పణిని రచించి, శ్రీకృష్ణునికి సమర్పించారు. ఒకరోజు మధ్యాహ్నం ఉడుపిలోని శ్రీకృష్ణుని గుడిలో శ్రీరాఘవేంద్రులు ధ్యానంలో మునిగి ఉన్నారు. ఉన్నట్టుండి గర్భగుడిలో అపూర్వమైన కాంతి కనిపించింది. మంజులమైన గజ్జెల శబ్దం వినిపించింది. శ్రీకృష్ణపరమాత్మ తనకు దర్శనం ఇవ్వబోతున్నారని శ్రీరాఘవేంద్రులకు అనిపించింది. ఆయన తన పక్కనే ఉన్న వీణను తీసుకొని శ్రావ్యంగా మీటసాగారు. అప్పుడు ఆయన నోటి నుంచి "ఇందు ఎనగె గోవిందా, నిన్నయ పాదారవిందవ తోరో ముకుంద ఇందిరా రమణ"(ఈ రోజు నాకు నీ పాదారవిందములను చూపించు ఇందిరా రమణా, ముకుందా) అనే అద్భుతమైన కృతి వెలువడింది. శ్రీ రాఘవేంద్రులు ఆనందంతో పాడుతూ, మధురంగా వీణ వాయిస్తూ ఉంటే... జగన్మోహనాకారుడైన బాలకృష్ణుడు ఆయనకు తన దివ్య మంగళరూపాన్ని అనుగ్రహించాడు. తను వేణుగానం చేస్తూ, బుడిబుడి అడుగులతో చుట్టూ నర్తించాడు. అనంతరం శ్రీరాఘవేంద్రులకు అభయప్రదానం చేసి అదృశ్యుడయ్యాడు. భగవంతుని దర్శనంతో పులకించిపోయిన ఆయన ఆనందబాష్పాలు రాలుస్తూ... దేవుణ్ణి పలు విధాలుగా స్తుతించారు.

# అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం

-మొదటిపేజీ తరువాయి

నేతన్నలకు అవినాభావ సంబంధం ఉంది. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు రుణాలు ఇచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం.

**50 ఏళ్లకే పెన్షన్..**

చేనేత కార్మికులకు తొలిసారిగా 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చిది తెలుగుదేశం పార్టీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. చిన్న వయస్సులోనే చేనేత కార్మికులు అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి ఉందని.. అందుకే 50 ఏళ్లకే పెన్షన్ తీసుకువచ్చామని ప్రకటించారు. 50 శాతం పెట్టుబడితో మరమగ్గాలకు రూ.80 కోట్లు ఖర్చు పెట్టామని స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో ఆప్కో ద్వారా కొనుగోళ్లు కూడా ఆపేశారని.. సబ్సిడీలు ఎత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో చేనేత పరిశ్రమ పూర్తిగా అంతరించిపోయిందని వాపోయారు. తమ ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా.. తనకు మొట్టమొదటిగా గుర్తొచ్చేది చేనేత కార్మికులేనని చెప్పుకొచ్చారు. ఈ నెల నుంచే చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇస్తామని భరోసా కల్పించారు. చేనేత కార్మికులు నేచే బట్టలపై జీఎస్టీ ఐదుశాతం ప్రభుత్వమే భరిస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువేనని తెలిపారు. 5,386 మందికి రూ.5 కోట్లు నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. 92,724 మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రూ.546 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. నేతన్న భరోసా కింద అదనంగా రూ.25 వేలు ఇప్పించే బాధ్యత తమదని ఉద్ఘాటించారు. పారిశ్రామికవేత్త సుచిత్ర ఎల్లాను అడ్వైజర్‌గా నియమించామని ప్రకటించారు. ఏదో చేయాలన్న తపన ఉన్నందునే సుచిత్ర ఎల్లాను నియమించామని స్పష్టం చేశారు. చేనేత కార్మికుడి నుంచి వినియోగదారుడి వరకు పద్ధతి ప్రకారం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**ప్రత్యేక గుర్తింపు తెస్తాం..**

'ఎన్ని ఆర్థిక ఇబ్బందులు చేనేతలకు ఎప్పుడూ అండగా ఉంటాం. జీఎస్టీని ఐదుశాతం తగించటం వల్ల 15 కోట్లు ఖర్చు అవుతుంది. ప్రముఖ డిజైనర్లను సంప్రదించి వారితో చేనేతలకు మరింత అధునాతన పద్ధతిలో వస్త్రాలను తయారు చేయిస్తాం. ట్రైస్బలిటీ విధానంతో ప్రపంచం అంతా చేనేతకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం. ఏపీలో వివిధ ప్రాంతంలో క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తాం. వెంకటగిరి, మంగళగిరి, శ్రీకాళహస్తి, ఉప్పాడల్లో 1374 మందికి పని దొరుకుతుంది. అమరావతిలో హ్యాండ్ లామ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. ఆదరణ 3తో మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తాం. ప్రొద్దుటూరులో చేనేత కుటుంబానికి చెందిన నందం సుబ్బయ్యను చంపింది వైసీపీ కిరాతకులే. మంగళగిరిలో ఇప్పటి వరకు టీడీపీ గెలిచింది. ఒక్కసారి మాత్రమే. లోకేష్‌కు వద్దని వారించినా, ఓడిన చోటనే గెలవాలని నిర్ణయించుకుని వచ్చి ఘన విజయం సాధించారు. మొదటి సారి ఐదువేల ఓట్ల తేడాతో మంగళగిరిలో ఓడిపోయిన లోకేష్.. రెండోసారి 90వేలతో గెలవడం ఆనందంగా ఉంది. 3 వేల కుటుంబాలకు దుస్తులు పెట్టీ పట్టాలు అందించిన ఘనత లోకేష్‌ది. మంగళగిరిని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని నిర్ణయించిన నాయకుడు లోకేష్. స్వర్ణకారుల కార్పొరేషన్ పెట్టి ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేశారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



**చేనేత క్లస్టర్ల ప్రొడక్ట్స్‌ను పరిశీలించిన సీఎం చంద్రబాబు..**

కాగా, మంగళగిరిలో గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. చేనేత ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. ఏపీలో పలు చేనేత క్లస్టర్ల ప్రొడక్ట్స్‌ను సీఎం పరిశీలించారు. క్లస్టర్లలో ఎంతమంది డిజైనర్లను నియమించారని అడిగారు. పది క్లస్టర్లలో పది మంది డిజైనర్లను నియమించామని అధికారులు తెలిపారు. చేనేత ఉత్పత్తులకు ఏ మేర డిమాండ్ ఉందని డిజైనర్లను సీఎం చంద్రబాబు అడిగారు. చేనేత ఉత్పత్తులపై సెలబ్రిటీలు మక్కువ చూపుతున్నారని డిజైనర్లు తెలిపారు. సెలబ్రిటీలకే కాక సామాన్యులకూ చేనేత ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారు. చేనేత ఉత్పత్తులన్నింటినీ ఇంటిగ్రేట్ చేసి తనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# బరితెగిస్తున్న మద్యం మాఫియా

**కాకినాడ :** అబ్కారీ శాఖ, మద్యం దుకాణదారుల మధ్య అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వార్ జరుగుతోంది. ఇది చివరకు జిల్లా అబ్కారీశాఖ కార్యాలయం ముందు నిరసనకు దిగేలా చేసింది. బాబోయ్ వీళ్ల లంచాలు దోపిడీని మేము తట్టుకోలేకపోతున్నాం. నెలకు లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాలంటే ఎక్కడ తేవాలంటూ బహిరంగ విమర్శలకు మద్యం షాపు యజమానులు దిగారు. ఏకంగా దుకాణాలు బంద్ చేసి ఆపై షాపుల తాళాలు పట్టుకొచ్చి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అప్పగించి నిరసనకు దిగడం పెద్ద హైడ్రామాను తలపించింది. ఇదిలా ఉంటే మద్యం షాపుల పరిధిలో అనధికార బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నరని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతుంటే చూస్తూ కూర్చోవాలా అన్నది ఎక్సైజ్‌శాఖ అధికారుల వాదన. మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో మాత్రం వీరి మధ్య యుద్ధం మామూలుగా జరగడం లేదని స్థానికులు చెవులు కొరుక్కుంటున్నారు. మద్యం దుకాణదారుల మైన తమ నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారంటూ మద్యం దుకాణదారులు తమ షాపులకు తాళాలు వేసి జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద? ధర్నాకు దిగారు. లక్షల రూపాయలు వెచ్చించి మద్యం షాపులు దక్కించుకున్న తమను ఎక్సైజ్ శాఖ అధికారులు తరచూ వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వైన్ షాపు నిర్వహకులు సోమవారం ఆందోళన చేపట్టారు. షాపులకు తాళాలు వేసి అమలాపురంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్దకు చేరుకుని తాళాలు ఎక్సైజ్ ఆఫీసులో ఇచ్చేసిన మద్యం షాపుల నిర్వాహకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారుల వేధింపులు భరించలేకపోతున్నామని ప్రతి నెల షాపునకు రూ. లక్ష ఇవ్వాలని ఎక్సైజ్ అధికారుల డిమాండు చేస్తున్నారంటూ ఆరోపించారుప్రతినెల ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మద్యం వ్యాపారాలు వాపోయారు. తరచూ తమపై ఎక్సైజ్ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్యాలయం అందోళన చేపట్టారు. షాపుల వద్ద మద్యాన్ని కొనుగోలు చేసే వారిని సైతం అరెస్టులు చేసి షాపులపై కేసులు కడుతున్నారని, ఇలాగైతే షాపులు మేము నడపలేమని ఎక్సైజ్ సిఐ కు తాళాలు అప్పగించి షాప్ యజమానులు తమ నిరసన తెలిపారుమద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా అనధికార బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని, ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా లిక్కర్ విక్రయాలు జరుగుతున్నాయని, మా దాడుల్లో దొరికిన పలువురిపై కేసులు నమోదు చేశామని చెబుతున్నారు. అయితే ఈ దాడుల నేపథ్యంలోనే మద్యం దుకాణదారులు తమపై కక్షకట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నరని మండిపడుతున్నారు. మద్యం దుకాణదారుల నుంచి తాము లక్షల రూపాయలు వసూళ్ల చేస్తున్నారని కొందరు మద్యం దుకాణదారులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని చెప్పుకొస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం షాపు నిర్వహకులమైన తమ నుంచి భారీ ఎత్తులో మామూళ్లు వసూళ్లకు అధికారులు పాల్పడుతున్న?రని మద్యం షాపుల నిర్వాహకులు మండిపడుతున్నారు. మేమంతా సిండికేట్‌గా ఏర్పడి లక్షల రూపాయలు పోగేసి అధికారులుకు ఇవ్వాలట.. ఎమ్మార్పీ రేటు కంటే అధికంగా అమ్ముకున్నా మాట్లాడరట అని చెప్పు కొస్తున్నారని మద్యం షాపు నిర్వాహకులు చెబుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరణ కోరగా ఇది నిరాధారమైన ఆరోపణలని కొట్టి పడేశారు.. మద్యం దుకాణాల పరిధిలో విచ్చలవిడిగా బెల్టషాపులను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మాత్రమే తాము దాడులు చేశామని ఆయన చెప్పారు.



# పెరుగుతున్న దూరం...

**గుంటూరు :** ఏపీలో అధికారం పోయిన తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు మాజీ సీఎం జగన్. బెంగుళూరు వేదికగా అక్కడి నేతల ద్వారా తనవంతు ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో బీజేపీ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో జగన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. దాని ద్వారా బల ప్రదర్శన చేశారు. జగన్‌కు మద్దతుగా ఉండే ఏపీలో కొందరు బీజేపీ నేతలు హైకమాండ్‌కి దృష్టికి పంపించినట్టు సమాచారం. ఎన్నికల్లో ఓడినా, మాజీ సీఎంకు ప్రజల్లో ఆదరణ ఉందన్నది అందులోని సారాంశం. ఈ విషయం లో కమలనాథుల నుంచి ఎలాంటి సంకేతాలు వచ్చేయో తెలీదు. మంత్రి సత్యకుమార్ ఎదురుదాడి చూసి షాకయ్యారు వైసీపీ నేతలు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలకు కౌంటరిస్తున్నారు టీడీపీ-జనసేన నేతలు. కానీ బీజేపీ నుంచి ఎలాంటి కౌంటర్లు పడలేదు. హైకమాండ్ సంకేతాలు ఏమో తెలీదుగానీ మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్య కుంభకోణం సూత్రధారి జగన్ అరెస్టు కానున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కూటమి ఏడాది పాలనపై చర్చకు సిద్ధమేనంటూ ఎటాకింగ్ మొదలుపెట్టారు. ఉన్నట్లుండి మంత్రి సత్యకుమార్ కామెంట్స్‌పై వైసీపీలో అప్పుడే చర్చ మొదలైంది. మంత్రి మాటల వెనుక బీజేపీ హైకమాండ్ ఉండవచ్చని అంటున్నారు. అందువల్లే నేరుగా లిక్కర్ స్కామ్‌లో జగన్ అరెస్టు కావడం ఖాయమని ఓపెన్‌గా చెప్పారని అంటున్నారు. మంత్రి సత్యకుమార్ గురించి చెప్పనక్కర్లేదు. హోంమంత్రి అమిత్ షాకు సత్యకుమార్ నమ్మినబంటుగా చెబుతారు ఆ పార్టీ నేతలు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఆఫ్ ద రికార్డులో చెబుతుంటారు. అందువల్లే మొన్నటి ఎన్నికల్లో ఆయన ధర్మవరం నుంచి గెలవడం, ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి కావడం చకచకా జరిగిపోయిందని అంటున్నారు. దీనికితోడు లిక్కర్ కేసు వ్యవహారం వైసీపీని కకావికలం చేసింది. దాని మూలాలు ఏకంగా అధినేత మెడకు చుట్టుకున్నాయి. జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనించిన బీజేపీ పెద్దలు మంత్రి సత్యకుమార్ ద్వారా ఎదురుదాడికి దిగేలా చేశాయని అనుకుంటున్నారు వైసీపీ నేతలు. ఈ లెక్కన వైసీపీకి కమలం నుంచి కష్టాలు తప్పవని అంటున్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరుగుతుందో చూడాలి.



## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?

-మొదటిపేజీ తరువాయి



బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్‌కు రాయితీపై విద్యుత్ అందించాం. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం. ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది. జీఎస్టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

**ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం జరుపుకున్న నేతన్నలందరికీ శుభాకాంక్షలు.**

ఈ రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు

..పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు. కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?. పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## ఎన్నికల సంఘంపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి పరిపక్వత లేదు

**ఒంగోలు:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పూర్తి నిరాధారమని భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. రాహుల్ ఆరోపణలు పరిపక్వత లేని విధంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఒంగోలులో మీడియాతో మాధవ్ మాట్లాడారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కర్ణాటక ఎన్నికల సంఘం స్పందించి ఆధారాలు సమర్పించాలని కోరింది. లేదంటే ఆ వ్యాఖ్యలను ఉపసంహారించుకోవాలని కోరినా ఆయన స్పందించలేదు. ఇదే ఆయనలో పరిపక్వత లేదని చెప్పేందుకు ఉదాహరణ. రాహుల్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే న్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై దృష్టి సారిస్తాం. పొగాకు నుంచి ఆక్వా వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది" అని పీవీఎన్ మాధవ్ అన్నారు.

## హైదారాబాద్‌లోనే ఇంకా ఏపీ ఆఫీసులు

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆ వచ్చే ఏడాది ద్వితీయార్థంలో జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జనాభా లెక్కల సేకరణ కార్యాలయం తెలంగాణ నుంచే పని చేస్తుంది. ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్గా ఐఏఎస్ అధికారి నివాస్ ను నియమిస్తూ జూలై 16న కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అందులోనూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేయాలని నిర్దేశించిందిరాష్ట్ర విభజ జరిగినా.. ఏపీ మాత్రం దేశంలో పెద్ద రాష్ట్రంగానే ఉంది. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీకి తరలించాల్సి ఉంది. 11 ఏళ్లు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం ఏపీ వైపు చూడడం లేదు. దానికి కారణం లేకపోలేదు. ఏపీకి రాజధాని లేకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల జనాభా గణన కార్యాలయాలకు సొంత వెబ్ సైట్లు ఉన్నాయి. అందులో ఆయా రాష్ట్రాలు, జిల్లాల వారిగా జనాభా లెక్కల వివరాలు, గెజిట్ నోటిఫికేషన్లు ఉంటాయి. మన పక్కనే ఉన్న తమిళనాడు, ఒడిస్సా, కర్ణాటక కార్యాలయాలకు సైతం వెబ్సైట్లు ఉన్నాయి. తెలంగాణలో కొనసాగుతున్న ఏపీకి సంబంధించిన కార్యాలయానికి మాత్రం సొంత వెబ్సైట్ లేదు. ఇది ముమ్మాటికి ఇబ్బందికరమే.ప్రస్తుతం దేశ పౌరుడికి గుర్తింపు ఆధార్ విశిష్ట ప్రాధికార పత్రంగా దానికి గుర్తింపు ఉంది. అయితే ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే యుఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా యుఐడిఏఐ కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజల సౌలభ్యం కోసం ఆర్వోల పరిధిలో రాష్ట్ర కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏర్పాటైన ఈ కార్యాలయం.. ఏపీలో మాత్రం లేదు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా హైదరాబాదులోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేసి అడిగితే అధికారులు అందుబాటులో లేరనే సమాధానం వస్తుంటుంది. దీంతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతున్నారు.


## 14 శాతం విజయం

**విజయవాడ :** సంపద సృష్టించి వాటితో పథకాలు, అభివృద్ధి పనులు చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. తొలి ఏడాదిలో ఈ విషయంలో 14 శాతం విజయాన్ని సాధించారు. జీఎస్టీని వసూళ్లలో 14 శాతం వృద్ధి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ఓ రకమైన నీరసం కనిపించింది. ప్రజలకు ఉపాధి ఉండేది కాదు. ఇసుక కొరతతో నిర్మాణాలు ఉండేవి కావు. ప్రభుత్వ పనులు లేకపోవడం, ఆర్థిక వ్యవహారాలు సాగకపోవడంతో వ్యవస్థ అంతా నీరసంగా ఉండేది. ఎవరిలోనూ ఉత్సాహం ఉండేది కాదు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకూ అంతా ఉస్సూరుమంటూ ఉండేవారు. అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక స్మగ్లింగ్ చేసే బిజినెస్ మాత్రమే సాగేవి. వాటిని వైసీపీ నేతలు చూసుకునేవారు. కానీ వైసీపీని పాతాళంలోకి నెట్టేసిన ఏడాదికే ఏపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఉపాధి పెరిగింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వృద్ధి పెద్ద రాష్ట్రాల్లో అత్యధికంగా ఉంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు 14శాతం పెరిగినట్లుగా తాజాగా లెక్కలు వచ్చాయి. మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించారు. పెద్ద రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ముందు ఉంది. జీఎస్టీని పెరుగుదల .. అంటే.. ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో భారీగా పెరుగుదల ఉండటమే. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ప్రజలకు అంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వారికీ ఉపాధి అందుతుంది.ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టే నిధుల్లో 30 శాతం వరకూ పన్నుల రూపంలో ప్రభుత్వానికే వస్తాయి. అందుకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిధుల సమీకరణకు .. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా నిధులు సేకరించి పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో, నగరాల్లో చిన్న చిన్న సందుల్లోనూ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది..ఏపీలో వ్యాపారవర్గాలకూ హుషారు వచ్చింది. గతంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో..ఐదు వేలో.. పదివేలో అకౌంట్లలో వేసినప్పుడు ఆ డబ్బులతో మాత్రమే ప్రజలు కొనుగోళ్లు చేసేవారు. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు అన్ని చోట్లా వ్యాపార వ్యవహారాలు పెరుగుతున్నాయి. రైతులకు ప్రభుత్వం తరపున మద్దతు లభిస్తోంది. మొత్తంగా ఏపీ ఇప్పుడు కాస్త తేరుకుంటోంది. గతంలోలా హుషారుగా పరుగెత్తేందుకు శక్తిని కూడదీసుకుంటోంది. మూడేళ్లలో ఎవరూ ఊహించనంత అభివృద్ధిని చేసి చూపించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. సంపద సృష్టి అంటే.. ప్రభుత్వ ఆదాయం పెంచడమే కాదు.. ప్రజల ఉపాధిని పెంచడం కూడా.

# ఏసీబీ చరిత్రలోనే అవినీతి రికార్డు




# చేనేతల సంక్షేమానికి యాక్షన్ ప్లాన్



## సంపాదనతో కాదు.. సాయంతోనే తృప్తి

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?



# బిజినెస్





## అమెరికా సుంకం వల్ల భారత ప్రపంచ ఎగుమతులపై ప్రభావం తక్కువే

అమెరికా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాలు, జరిమానా ఈ నెల 7 నుంచి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో వాటి ప్రభావం పెద్దగా ఉండదని పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(పీహెచ్‌డీసీఐ) వెల్లడించింది. బుధవారం పీహెచ్‌డీసీఐ విడుదల చేసిన కొత్త శ్వేతపత్రం ప్రకారం, అమెరికా 25 శాతం మేర టారిఫ్ విధించినప్పటికీ మొత్తం భారత్ ప్రపంచ ఎగుమతుల్లో 1.87 శాతం మాత్రమే దెబ్బతినే అవకాశం ఉంది. విలువ పరంగా 8.1 బిలియన్ డాలర్ల(రూ. 71 వేల కోట్ల) మేర ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ మొత్తం సరుకుల ఎగుమతుల్లో చాలా తక్కువ భాగం. 2024-25లో భారత్ మొత్తం రూ. 86.5 బిలియన్ డాలర్లు(రూ. 7.6 లక్షల కోట్ల) విలువైన సరుకులను ఎగుమతి చేసింది. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాల వల్ల భారత జీడీపీపై పడే ప్రభావం కూడా అత్యల్పంగా 0.19 శాతంగా పీహెచ్‌డీసీఐ అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా కొనసాగుతోంది. సుంకాల ఎఫెక్ట్ ఉన్నప్పటికీ భారత వృద్ధి తట్టుకోగలదని పీహెచ్‌డీసీఐ అధ్యక్షుడు హేమంత్ జైన్ అన్నారు. ఎక్కువగా ప్రభావితం అయ్యే ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రత్నాభరణాలు, రెడీమేడ్ దుస్తులు ఉన్నాయి. దీన్ని అధిగమించేందుకు, ఎగుమతులను పెంచి గ్లోబల్ మార్కెట్లో మరింత దూకుడుగా వ్యవహరించేలా, ఉత్పత్తిని పెంచడం, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని పీహెచ్‌డీసీఐ పేర్కొంది.

## భారత్ ఎప్పుడూ రాజీపడబోదు: మోదీ



మన రైతుల ప్రయోజనాలే మా ప్రథమ ప్రాధాన్యత అని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారతదేశం తన రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్యకారుల ప్రయోజనాలపై ఎప్పుడూ రాజీపడదని ప్రధాని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఐసిఎఆర్ పుసాలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుంకాల సంక్షోభం మధ్య, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కీలక ప్రకటన చేశారు. మన రైతుల ప్రయోజనాలే మా ప్రధాన ప్రాధాన్యత అని ప్రధాని అన్నారు. భారతదేశం తన రైతులు, పశువుల పెంపకందారులు, మత్స్య కార సోదర సోదరీమణుల ప్రయోజనాల కోసం భారత్ ఎప్పుడూ రాజీపడదని ప్రధాని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలుసు, కానీ దానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. ఢిల్లీలోని ఐసిఎఆర్ పుసాలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ రైతులు, మత్స్యకారులు, పాడిరైతుల కోసం.. భారత్ ప్రభుత్వం నిలబడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, కొత్త ఆదాయ వనరులను సృష్టించడం అనే లక్ష్యాల కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

ఎన్డీయే ప్రభుత్వం రైతుల బలాన్ని దేశ పురోగతికి ఆధారంగా పని చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజనకు కూడా ఆమోదం లభించిందని మోదీ తెలిపారు. దీని కింద వ్యవసాయం వెనుకబడిన 100 జిల్లాలను ఎంపిక చేశామని చెప్పారు. ఇక్కడ సౌకర్యాలు కల్పించడం ద్వారా, రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా, వ్యవసాయంలో కొత్త విశ్వాసం ఏర్పడుతోంది. 10 వేల ఎఫ్‌పిఓల ఏర్పాటు చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తిని పెంచిందని ఆయన అన్నారు. సహకార, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్నిచ్చిందని ఆయన అన్నారు. దీంతో పాటు, ఇ-నామ్ కారణంగా, రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడం సులభతరం అయిందని ప్రధాని మోదీ అన్నారు.

## మీరు సుంకాలు పెంచుకోండి, మేము ప్రత్యామ్నాయం చూసుకుంటాం



భారత దిగుమతులపై డొనాల్డ్ ట్రంప్ బుధవారం విధించిన అదనపు 25 శాతం సుంకంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కూడా చేరారు. అమెరికా ఆర్థిక బెదిరింపులకు దిగుతోందని, భారత ఇంధన నిర్ణయాలపై ఇలాంటి ధోరణికి లొంగేది లేదని ప్రకటించారు. రాయితీతో కూడిన రష్యా చమురును కొనుగోలు చేయడంపై భారత వైఖరికి మద్దతిస్తూ, వాషింగ్టన్ నిబంధనలుగా పరిగణిస్తున్న ప్రకటనను తిరస్కరించారు. 'మీరు మా ఎగుమతులపై సుంకాలు విధించవచ్చు, కానీ మా సార్వభౌమత్వంపై కాదు. ఒత్తిళ్ల కంటే మా దేశ ఇంధన భద్రతను, ఆదేశాల కంటే రాయితీలను ఎంచుకుంటాం. మీరు సుంకాలు పెంచుకోండి, మేము సంకల్పంతో ముందుకెళ్తాం. మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించి, స్వావలంబనను కనుగొంటామే కానీ ఎవరికీ తల వంచేది లేదని ' సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గోయెంకా పోస్ట్ భారత పరిశ్రమ, రాజకీయ వర్గాలలో పెరుగుతున్న సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధంతో ముడిపడి ఉన్న జాతీయ భద్రతా చర్యగా ట్రంప్ టారిఫ్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, వాణిజ్య చర్చలు విఫలమైన తర్వాత భారత్‌పై ఒత్తిడి చేసే ప్రయత్నంగా విమర్శకులు దీనిని భావిస్తున్నారు.



## భారత్‌పై అదనంగా మరో 25 శాతం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రభుత్వానికి మరో షాకిచ్చారు. ఇప్పటికే భారత దిగుమతులన్నింటిపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన ట్రంప్, బుధవారం అదనంగా మరో 25 శాతం టారిఫ్ విధిస్తూ కొత్త ఉత్తర్వుపై సంతకం చేశారు. రష్యాతో భారత చమురు వ్యాపారం కొనసాగడం అమెరికా జాతీయ భద్రతకు ముప్పుగా పేర్కొంటూ, ఈ ఉత్తర్వు ఉక్రెయిన్ వివాదంతో ముడిపడి ఉన్న చర్యల ఆధారంగా రూపొందించినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్‌పై అమెరికా సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగింది. అంతకుముందు రోజే డొనాల్డ్ ట్రంప్ రష్యా చమురు కొనుగోలుకు సంబంధించి అక్కసు వెళ్లగక్కుతూ మరో 24 గంటల్లో భారీ టారిఫ్ విధిస్తానని వెల్లడించారు. అన్నట్టుగా బుధవారం సుంకాలను డబుల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే, అదనంగా విధించిన 25 శాతం సుంకాలు ఉత్తర్వుపై సంతం చేసిన 21 రోజుల తర్వాత అమల్లోకి వస్తుందని వైట్‌హౌస్ తెలిపింది. అంటే ఆగష్టు 27 నుంచి 50 శాతం సుంకాలు అమలు కానున్నాయి. అంతేకాకుండా ఒకవేళ ట్రంప్ టారిఫ్‌కు ప్రతీకారంగా భారత్ కూడా సుంకాలను విధిస్తే, అధ్యక్షుడు వాటిని సవరించవచ్చని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. సుంకాన్ని 50 శాతానికి పెంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి బుధవారం భారత్ ప్రతిస్పందించింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేశ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయం 'అనుచితం, అన్యాయం, అసమంజసమని ఎంఈఏ విమర్శించింది. భారత దిగుమతులు మార్కెట్ ఆధారంగా జరుగుతాయని, దేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రత లక్ష్యంతో చేశామని, దీనిపై ఇప్పటికే మా వైఖరిని స్పష్టం చేసామని పేర్కొంది. అలాగే, ఇతర దేశాలు తమ స్వంత జాతీయ ప్రయోజనాల కోసం తీసుకుంటున్న చర్యల తరహాలోనే భారత నిర్ణయాలపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ఎంచుకోవడం చాలా దురదృష్టకరమని ఎంఈఏ పేర్కొంది.

## నష్టాలలో భారత స్టాక్ మార్కెట్లు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతులు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరింది. ఈ ప్రభావంతో ముఖ్యంగా వస్త్రాలు, సముద్ర ఉత్పత్తులు, తోలు వంటి ఎగుమతి రంగాలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. భారతదేశం ఈ చర్యను 'అన్యాయం, అసంబద్ధం' అని ఖండించింది. రష్యా చమురు దిగుమతుల కారణంగా అమెరికా నుంచి 50 శాతం టారిఫ్ ఎదుర్కొంటున్న దేశాల్లో బ్రెజిల్ తర్వాత భారతదేశం రెండోది. ఉదయం ట్రేడింగ్‌లో 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 335.71 పాయింట్లు పడిపోయి 80,208.28 వద్ద, 50 షేర్ల ఎన్ఎస్ఈ నిఫ్టీ 114.15 పాయింట్లు తగ్గి 24,460.05 వద్ద ట్రేడ్ అయ్యాయి. సెన్సెక్స్‌లోని అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎటర్నల్, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు నష్టాల్లో ఉన్నాయి. అయితే, ట్రెంట్, టైటాన్, సన్ ఫార్మా, ఐటీసీ వంటి షేర్లు లాభాలను నమోదు చేశాయి. ఆసియా మార్కెట్లలో మాత్రం దక్షిణ కొరియా కొస్పి, జపాన్ నిక్కీ 225, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్, హాంకాంగ్ హ్యాంగ్ సెంగ్ సూచీలు సానుకూలంగా కొనసాగాయి. బుధవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అయితే, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐఎస్) బుధవారం రూ. 4,999.10 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు ఒక శాతం పెరిగి 67.56 డాలర్లకు చేరుకుంది. బుధవారం సెన్సెక్స్ 166.26 పాయింట్లు పడిపోయి 80,543.99 వద్ద, నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద ముగిశాయి.

## ఉద్యోగుల కోసం ఎయిర్‌ఇండియా ప్రత్యేక యాప్




ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, వారి కుటుంబాల కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ఉద్యోగుల భావోద్వేగ , మానసిక శ్రేయస్సు కోసం 600 కంటే ఎక్కువమంది నిపుణులతో కూడిన వన్-టు-వన్ థెరపీ, సైకియాట్రీ సెషన్‌లను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ యాప్ రోజూవారి ఉద్యోగుల కార్యాచరణకు సంబంధించి రాసుకునేందుకు, మానసిక స్థితిని ట్రాక్ చేయడం, ఏఐ-ఆధారిత చాట్‌బాట్ మద్దతు లాంటి సాధనాలను కూడా అందించనున్నట్టు సంస్థ వెల్లడించింది. 260 మంది మరణించిన అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ఒకే రోజు (జూన్ 16) 112 మంది పైలట్లు అనారోగ్యానికి గురయ్యారని సంస్థ గుర్తించింది. ఇందులో 51 మంది కమాండర్లు, 61 మంది ఫస్ట్ ఆఫీసర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో యాప్ ద్వారా, ఉద్యోగుల్లు తమ సౌకర్యానికి సరిపోయే ప్రొఫెషనల్‌తో వన్-టు-వన్ సెషన్‌లను బుక్ చేసుకోవచ్చు. గతంలోనూ విమాన సిబ్బంది, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో సహాయపడటానికి ప్రత్యేక శిక్షణను అందించాలని విమానయాన సంస్థలకు 2023లో డీజీసీఏ సర్క్యులర్ జారీ చేసింది.

## ఐపీఓ యోచనలో ఇండోసోల్




షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న 1 గిగావాట్ఉత్పత్తి లైన్ ప్రారంభమైన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వెళ్లనున్నట్లు ప్రకటించింది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద ఇండోసోల్ సోలార్ గుర్తింపు పొందిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం రూ. 5,175 కోట్ల ప్రోత్సాహకాలను అందుకున్నట్టు వెల్లడించారు. ఇండోసోల్, క్వార్ట్జ్ నుండి సోలార్ పివి మాడ్యూల్స్ వరకు పూర్తి సమగ్ర గిగా స్కేల్ సోలార్ పివి తయారీ సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ సోలార్ రంగంలో ప్రముఖ కంపెనీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమగ్ర తయారీ విధానం సోలార్ ప్యానెల్ ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను కవర్ చేస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఇది తమ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దేశీయ సోలార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయనుందని తెలిపింది.

# చక్కని ఆరోగ్యం

## రోజు 30 నిమిషాలు వాకింగ్ చేస్తున్నారా?



వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక మన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా మన ఆరోగ్యం అనేక విధాలుగా ప్రభావితమవుతుంది. దీని కారణంగా పిల్లలు చిన్నతనం నుండి తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. వీటిలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. తదనంతరం కడుపునొప్పి, ఫ్యాటీ లివర్, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఈరోజుల్లో పని భారం వల్ల చాలా మంది ఇంటి బయట ఎక్కడికీ వెళ్లడం లేదు. అందువల్ల శరీరాన్ని చురుకుగా ఉంచాలనే కోరిక ఉండదు. వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక మన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గడం: జిమ్‌కి వెళ్లి బరువులు ఎత్తలేకపోయినా.. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. అందువలన మన శరీరంలోని అదనపు కొవ్వు తగ్గుతుంది. శరీర బరువు కూడా తగ్గుతుంది. నడక మన జీవక్రియను పెంచడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం: రోజూ 30 నిమిషాల పాటు నడవడం వల్ల పక్షవాతం, అధిక రక్తపోటు, టైప్ 2 మధుమేహం, గుండె జబ్బులు మొదలైన అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షించుకోవచ్చు. అలాగే నడక గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అలాగే దయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎముకలను బలపరుస్తుంది: ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడవడం వల్ల మన ఎముకలు దృఢంగా మారడంతో పాటు కండరాలు బలపడతాయి. కండరాల తిమ్మిరి, ఎముకల నొప్పులు, కీళ్లనొప్పులు వంటి సమస్యలకు నివారణలు లేవు. కానీ రోజూ వాకింగ్ చేయడం వల్ల దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. కీళ్ల నొప్పులతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు రోజూ నడవాలి.

శక్తి స్థాయి: నడక వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. రోజువారీ జీవితంలో అల్పాహారం తర్వాత పనికి వెళ్లడం, రొటీన్ పని చేసి నిద్రపోవడం చాలా అనర్థాలను తెస్తుంది. అందువలన శరీరం నిష్క్రియాత్మకత మిమ్మల్ని శక్తిని కోల్పోయేలా చేస్తుంది. దీనికి విరుద్ధంగా ఇది నడకకు శక్తినివ్వడమే కాకుండా ఉల్లాసాన్ని కూడా ఇస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వైరల్ ఫ్లూతో సహా తరచుగా వ్యాధులతో బాధపడేవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని దీని అర్థం. ఒక వ్యక్తి నిరంతరం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థతో బాధపడుతుంటే, అది వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలను పెంచుతుంది. అలా ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు.మధుమేహం: రోజూ ఉదయం కనీసం 30 నిమిషాల పాటు నడవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. మీకు డయాబెటిక్ ఉన్నప్పటికీ మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడే వారు ప్రతిరోజూ ఉదయం 30 నిమిషాల పాటు నడవడం ఎంతో మేలంటున్నారు నిపుణులు. ఇది రక్తపోటును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

## రోజూ గ్లాస్ మజ్జిగ తాగితే..?



మజ్జిగలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి2, విటమిన్ బి12 అలాగే పొటాషియం, భాస్వరం, అయోడిన్, జింక్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ప్రోబయోటిక్స్ పేగులను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయం చేస్తుంది. మజ్జిగ తీసుకోవడం వల్ల ఎముకలు బలపడతాయి. మొత్తం ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఎండాకాలంలో ఈ మజ్జిగ తాగితే.. మనకు వేడి చేయకుండా ఉంటుందని, శరీరాన్ని చల్లగా మార్చడానికి సహాయపడుతుందని నమ్ముతారు. అయితే, రాత్రిపూట నిద్రకు ముందు మజ్జిగా తాగితే ఏమౌతుందో తెలుసా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే.. మజ్జిగ ప్రోబయోటిక్ అధికంగా ఉండే ఆహారం. దీనిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా వేసవిలో ఈ మజ్జిగ తాగితే.. మనకు వేడి చేయకుండా చేసి, శరీరాన్ని చల్లగా మార్చడానికి సహాయపడుతుంది.

అంతకాదు.. బరువు తగ్గడానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నావారు పగటిపూట కాకుండా రాత్రిపూట మజ్జిగ తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. రాత్రి పూట మజ్జిగ తీసుకోవటం వల్ల దీనిలో ఉండే ప్రోటీన్ , కాల్షియం మిమ్మల్ని ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచుతుంది. దీంతో రాత్రుళ్లు అతిగా తిండకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా బరువు పెరగకుండా ఉంటారు. మజ్జిగలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మంచి నిద్రకు కూడా సహాయపడుతుంది. మజ్జిగ తాగిన తర్వాత ఎక్కువ సేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఆకలి వేయదు. అలాగే, మజ్జిగలో ప్రోటీన్ ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. దీంతో తొందరగా ఆకలి వేయకుండా ఉంటుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. రాత్రిపూట జీలకర్ర , నల్ల మిరియాలతో కలిపిన మజ్జిగను తీసుకుంటే, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. బరువు తగ్గడానికి అవసరమైన జీవక్రియ కూడా బాగానే ఉంటుంది. మజ్జిగలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి2, విటమిన్ బి12 అలాగే పొటాషియం, భాస్వరం, అయోడిన్, జింక్, ప్రోబయోటిక్స్ ఉంటాయి.

## టీ తాగడం ఆ రోగ్యానికి మంచిదేనా?

టీ ఎవరు తాగరు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ టీ తాగుతుంటారు. ఇక టీ తాగడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సార్లు దీని వలన దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ముఖ్యంగా కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారు అస్సలే టీ తాగకూడదు అంటారు. టీ ఎవరు తాగరు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ టీ తాగుతుంటారు. ఇక టీ తాగడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సార్లు దీని వలన దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ముఖ్యంగా కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారు అస్సలే టీ తాగకూడదు అంటారు. బీపీ ఉన్న వారు టీ తాగడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే? టీలో కెఫీన్ ఎక్కువగా ఉంటుంది. అందువలన దీనిని ప్రతి రోజూ తినడం వలన ఇది రక్తపోటును పెంచడమే కాకుండా, ఇది శరీరంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. బీపీ ఉన్న వారు టీని అతిగా అస్సలే తీసుకోకూడదంట. దీని వలన రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుందంట. అయితే కొంత మందికి టీ మానెయ్యడం కూడా ఓ సవాలు లాంటిదే. అందుకే ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే? బీపీ సమస్యతో బాధపడేవారు రోజుకు ఒక కప్పుకు మించి టీని తీసుకోకూడదు. రోజుకు ఒక కప్పు టీ తాగడం వలన ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదని సూచిస్తున్నారు. ఇక కొందరు ఉదయం లేచిన వెంటన పరగడుపున టీ తీసుకుంటారు. అయితే ఇది అస్సలే ఆరోగ్యానికి మంచిది కాదంట. దీని వలన గుండెల్లో మంట, ఎసిడిటీ సమస్యలు వస్తుంటాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే? బీపీ సమస్యతో బాధపడేవారు రోజుకు ఒక కప్పుకు మించి టీని తీసుకోకూడదు. రోజుకు ఒక కప్పు టీ తాగడం వలన ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదని సూచిస్తున్నారు.



## ప్రెగ్నెన్సీ సమస్యలకు ఈ పండుతో చెక్ పెట్టండి..

అవకాడో పండు కొంచెం ఖరీదైనదే కానీ ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అందుకే వైద్యులు దీనిని మితంగా తినమని చెబుతారు. ఈ పండులోని ఔషధ గుణాలు స్త్రీ సంబంధిత సమస్యలకు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. అవకాడో పోషకాలు మెండుగా పండు. అంతే కాదు, ఇది మహిళల ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అవును.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, అవకాడోలు హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మహిళలు కనీసం వారానికి ఒకసారి లేదా నెలకు ఒకసారి ఈ పండును తినాలి. ముఖ్యంగా ఋతు సమస్యలు ఉన్నవారు ఎటువంటి మందులు లేకుండా దాని నుండి ఉపశమనం పొందవచ్చు. అవకాడో గర్భధారణకు కూడా మంచిది. దీనిలో అధిక ఫోలిక్ యాసిడ్ కంటెంట్ ప్రెగ్నెన్సీకి ముందు, ప్రెగ్నెన్సీ సమయంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది పిండం అభివృద్ధికి కూడా సహాయపడుతుంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తినవచ్చు. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం ఋతుస్రావాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇది ఋతుస్రావం సమయంలో కడుపు నొప్పిని కూడా తగ్గిస్తుంది. అవకాడో చర్మానికి మంచిది. ఇందులో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

అవకాడో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అంతే కాదు ఈ పండ్లలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల హార్మోన్లను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి. ఈ పండు గుండె ఆరోగ్యానికి మంచిది. అంతే కాదు, ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అందువలన, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ పండ్లు ఎముకలను బలంగా ఉంచుతాయి.

## విటమిన్ బి12 లోపిస్తే ఇంత డేంజరా..?



మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. ఈ విటమిన్ లోపిస్తే శరీరంలో కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. వాటిని నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే తిమ్మిర్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. తిమ్మిరి ఎక్కడం, సూదులతో పొడిచినట్లుగా అనిపించడం లాంటివి జరుగుతాయి. విటమిన్ బి12 లెవెల్స్ తక్కువగా ఉన్నట్లయితే జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. ఏకాగ్రత కోల్పోతారు. డిమెన్షియాకు కూడా దారి తీస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే హార్ట్ బీట్ విషయంలో ఇబ్బందులు కలుగుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది ఆక్సిజన్ రవాణా తగ్గిపోవడం వల్ల ఇలా జరుగుతుంది. విటమిన్ బి12 లోపం ఉంటే ముఖం పాలిపోతుంది. వచ్చకామెర్లు వచ్చినట్లుగా చర్మం మారిపోతుంది.

అలాంటప్పుడు కూడా ఒకసారి డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవడం ఉత్తమం..విటమిన్ బి12 ఒంట్లో తక్కువగా ఉన్నట్లయితే నీరసం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

ఎనర్జీ కూడా తగ్గిపోతుంది.విటమిన్ బి12 లోపం ఉంటే మూడ్ స్వింగ్స్, చికాకుతో పాటుగా డిప్రెషన్ సమస్యను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. నోటిలో అల్సర్లు రావడం కూడా విటమిన్ బి12 లోపానికి కారణం. అలాంటప్పుడు కూడా డాక్టర్‌ను కలిసి మెడికేషన్ తీసుకోవడం మంచిది. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే నడవడానికి ఇబ్బందిగా ఉండడం, పదేపదే పడిపోవడం, సరిగ్గా బాడీ బ్యాలెన్స్ చేసుకోలేకపోవడం వంటి ఇబ్బందులు వస్తాయి. శాకాహారులకి, వృద్ధులకి విటమిన్ బి12 లోపం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. బి12 ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలని, అవసరమైన మెడిటేషన్ చేస్తే సమస్య రాకుండా కాపాడుకోవచ్చు. అరికాళ్లు, చేతుల్లో మండుతున్నట్లు అనిపిస్తే అది విటమిన్ B12 లోపానికి సూచిక కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. బి12 లోపంతో నరాల పనితీరు కూడా బలహీనపడుతుంది. తగినంత విశ్రాంతి తీసుకున్నా అలసటగా ఉండటం, బలహీనత, శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, కళ్లు తిరగడం, చర్మం పాలిపోవడం, గుండెదడ, జీర్ణ సమస్యలు, ఏకాగ్రత లేకపోవటం లాంటి ఇతర లక్షణాలు

## ఇప్పుడే జాగ్రత్త పడకపోతే మూడిందే..



దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువత అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రమాదం ఉంది. బయట షాపుల్లో కొనుక్కుని తినే చిప్స్ లాంటి జంక్ ఫుడ్స్ ప్యాకెట్ ఫుడ్స్ మీద సాల్ట్ షుగర్ ఫ్యాట్ ఇండికేషన్స్ ముద్రించాలనేది ప్రభుత్వం అబ్జర్వేషన్ లో ఉంది. ఏకంగా ప్రధాని మోదీనే భారత దేశంలో ఫ్యాట్ అధికంగా వినియోగంలో ఉంది మీరు తీసుకునే ఫ్యాట్‌లో 10% తగ్గించండి అని సూచన చేశారు. టీవీ9 తో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సీనియర్ సైంటిస్ట్ సుబ్బారావు మాట్లాడారు. దేశవ్యాప్తంగా జరిగిన రీసెర్చ్ లో ఒబేసిటీ ఉబకాయం చాలా ఫాస్ట్ గా పెరుగుతున్నట్టుగా అధ్యయనాలు తేల్చాయి. లైఫ్ స్టైల్ లో మార్పు, శారీరక శ్రమ తగ్గిపోవడం, స్ట్రెస్ పెరగటం, నిద్రలేమి, అధికంగా మొబైల్ వినియోగం లాంటి కారణాలు అధికమయ్యాయి. షుగరు సాల్ట్ ఫ్యాట్ అధిక మోతాదులో తీసుకోవటం ఒబెసిటీకి కారణం. అందుకనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో షుగర్ సాల్ట్ ఫ్యాట్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచన చేయటం జరిగింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతిరోజు 5 టీ స్పూన్స్ అంటే 25 గ్రాముల షుగర్ తీసుకోవచ్చు. అసలు షుగర్‌ను పూర్తిగా అవైడ్ చేస్తే చాలా మంచిది. షుగర్ కు బదులుగా తాటి బెల్లం, బెల్లం, తేనె బెటర్ అనుకుంటాం కానీ షుగర్ ఎంత ప్రమాదమో అవి కూడా అంతే స్థాయిలో ప్రమాదం. 100 గ్రాముల చాక్లెట్స్ లో 11 టీ స్పూన్స్, అదే 100 గ్రాముల గులాబ్ జామ్ లో 11 టీ స్పూన్స్ షుగర్ ఉంటుంది. 100 గ్రాముల జిలేబిలో 8 టీ స్పూన్లు 100 ఎంఎల్ కూల్డ్రింక్ లో ఆరు టీ స్పూన్ల షుగర్ బాడీ లోకి వెళ్తుంది. ఇది పరిమిత స్థాయి కంటే కచ్చితంగా అధిక మోతాదు. పిజ్జా, పేస్ట్రీ, కుకీస్, బ్రెడ్, చీజ్, సమోసా , మయోనీస్ వీటన్నింటిలో ఫ్యాట్ అధిక మోతాదులో ఉంటుంది ఒక మనిషి సగటున 30 గ్రాములకు మించిన ఆయిల్ ఇంటెక్ తీసుకోకూడదు. హై షుగర్ ఫ్యాక్ సాల్ట్ ఇవన్నీ ఒక ఫుడ్ ను రుచికరంగా తయారు చేస్తాయి కానీ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి ఇండస్ట్రియల్ లెవెల్లో ప్యాక్డ్ ఫుడ్ తయారు చేస్తున్నప్పుడు రుచి కోసం వీటన్నిటిని ఎక్కువ మోతాదులో వాడుతారు ఇది ప్రమాదకరం. ఇప్పుడు జాగ్రత్త పడకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవు. భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం ఒబేసిటీ క్యాన్సర్ గుండెజబ్బు సమస్యలతో దేశం బాధపడే పరిస్థితులు ఉంటాయి. గత 30 ఏళ్లలో లలో అండర్ న్యూట్రిషన్ సమస్య నుంచి ఓవర్ న్యూట్రిషన్ సమస్యకు పరిస్థితులు మారుతున్నాయి.